www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
ఆదివారం 18, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 201 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్




# మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సింఎం రేవంత్

మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ది చెందుతుందని అన్నారు.



వివరాలు 2లో





# డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

**ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవంత్ అభినందనలు**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

వార్త 2లో



## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

**భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత**



వార్త 2లో



# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు.

వార్త 2లో



పేజీ 2లో

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

**కరీంనగర్ వేదికగా కేసీఆర్ ఉద్యమ పిలుపు అదో చారిత్రక సన్నివేశమన్న కేటీఆర్**



## సీపీ ఆనంద్‌కు సిఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసారు. దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో అవార్డు అందుకున్న సీపీ దానిని సిఎంకు వివరించారు.. 138 దేశాలతో పోటీ-పడి ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ గా నిలవడంపై సీవీ ఆనంద్ ను సిఎం రేవంత్ అభినందించారు. ఈ సందర్భంగా నగర పోలీసులను సిఎం అభినందించారు. ఇలాగే ముందుకు సాగాలన్నారు.

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు

**పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల**

కాళేశ్వరం, అక్షిత ప్రతినిధి :

కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల



నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వాయర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోందన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలేదని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నామనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

## భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

# తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

## కరీంనగర్ వేదికగా కేసీఆర్ ఉద్యమ పిలుపు

## అదో చారిత్రక సన్నివేశమన్న కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దశాబ్దాలపాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

# పాక్‌కు గూఢచర్య సేవలు

## యూట్యూబర్ సహా ఆరుగురి అరెస్ట్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఇంటిదొంగలు పట్టుబడ్డారు. గూఢచర్యం కేసులో యూట్యూబర్ అరెస్ట్ అయ్యారు. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడించారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు. హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదురోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, -టె-లిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు- చెప్పారు.

# మహిళలే దేశానికి ఆదర్శం

## అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం

## కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం

## వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్













**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం

## హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.



# కొమురవెల్లి ఆలయ ఏఈఓకు వినతి పత్రం

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద పూర్వం నుండి పసుపు కుంకుమ అమ్ముకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని యధావిధిగా అమ్ముకొని ఇవ్వాలని ఏఈఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు పసుపు కుంకుమ పట్నం సమాను వచ్చే భక్తులకు తక్కువ ధరకు అమ్ముతూ వారు జీవనం సాగిస్తున్నారు. దానినే



ఆధారం చేసుకుని వాళ్ళకుటుంబాలను పోషించుకుంటున్నారు. కానీ కొంతమంది నాయకుల ప్రోత్బలంతో దానిని టెండర్ వేసి ఇటు చిరు వ్యాపారులకు అటు దేవస్థానం కి వచ్చే భక్తులకు రేట్లు పెంచి ఇద్దరికీ నష్టం వచ్చే విధంగా దేవాలయ అధికారులు గతంలో ఉన్న పాలకమండలి నిర్ణయాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ మధ్యకాలంలో టెండర్ పేరు చెప్పి చిరువ్యాపారులను పసుపు కుంకుమ అమ్మకోనియ్యకుండా వారిపై ఒత్తిడి తెస్తూ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అమ్మకోనియ్యకుండా అడ్డుకోవడం పేదల పొట్టలు కొట్టడమే అని వారి ఉపాధిని దెబ్బతీయటమే అని అన్నారు. భక్తుల నుండి లక్షలాది రూపాయలు దేవాలయానికి ఆదాయం వస్తున్నప్పటికీ పేదల జీవితాలతో ఆడుకోవటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా టెండర్లను రద్దు చేసి గతం నుండి అమ్ముకుంటున్న వారిని యధావిధిగా అమ్ముకొని ఇవ్వాలని ఆయన దేవస్థానం ఎఈవోనుకోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల నాయకులు తాడూరు మల్లేశం, పసుపు కుంకుమ అమ్ముకునేవారు లావణ్య, కనుకవ్వ, లలిత, పద్మ, బాల లక్ష్మి, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# గెటాక్స్ న్యాచురల్ ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించిన శివకుమార్.





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శీరాంనగర్ కాలనీ ఎ బ్లాక్ లో కొత్తగా గెటాక్స్ న్యాచురల్ ఐస్ క్రీమ్ కొండాపూర్ బ్రాంచ్ షాప్ ను శనివారం రోజు శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ కాలనీ ప్రెసిడెంట్ కె.శివకుమార్ చేతులమీద ఐస్ క్రీమ్ షాప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జెనరల్ సెక్రటరీ టి.వి రమణ, ఎం. ప్రసాద్ రావు, కె.శ్రీనివాస్, డాక్టర్ మల్లేష్ , ఆకుల సోమయ్య, జాయింట్ సెక్రటరీ జె.నర్సింహారెడ్డి, చంద్రమౌళి, బి.రామకోటయ్య, పి. ఈశ్వరయ్య, బి.సి సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు వల్లెపు మాధవరావు లు గెటాక్స్ న్యాచురల్ ఐస్ క్రీమ్ షాప్ యాజమాన్యం పి. వంశీ నాయుడు, వి.రాహుల్ వి. ప్రియాంక జయశ్రీ , పి. వెంకట్రావు లకు శుభాకాంక్షలు తెలుపుతూ వారు అభివృద్ధి చెందుతు ఇంకా మరిన్ని బ్రాంచిలుగా విరాజిల్లి వృద్ధి చెందాలని ఆశీస్సులను అందించడం జరిగింది.

# దీపికకు గణితంలో పీహెచ్‌డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని దీపిక ఏ.ఆర్. డాక్టరేట్ కు అర్హత సాధించారు. లీనియర్, నాన్-లీనియర్, ఎక్స్ పోనెన్షియల్ స్ట్రెచింగ్ షీట్ పై నానో ఫ్లూయిడ్ల వేడి, ద్రవ్యరాశి బదిలీ విశ్లేషణకు సంఖ్యా విధానం అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. గోవర్ధన్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ దీపిక చేసిన పరిశోధన నానో ఫ్లూయిడ్లతో కూడిన సంఖ్యా మోడలింగ్, ఉష్ణ బదిలీ దృగ్విషయాలపై వినూత్న అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. ఇది ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్సెస్ లో పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తోందన్నారు. అంతేగాక, ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ దీపిక నాలుగు పరిశోధనా పత్రాలను స్కోపస్ ఇండెక్స్ జర్నల్ లో ప్రచురించినట్టు తెలియజేశారు.డాక్టర్ దీపిక సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.డాక్టర్ దీపిక సాధించిన విజయం, ఆయా విభాగాలలో అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

# గోపినగర్‌లో మినీ ఫంక్షనహాల్ నిర్మించాలి..

## ఆరంభ టౌన్ షిప్ లో గ్రౌండు వేలంపాటను విరమించుకోవాలి..

## మారబోయిన రవి యాదవ్

**శేరిలింగంపల్లి,అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపినగర్ కాలనీ లో ఉన్న బీ సి హాస్టల్ పక్కన ఉన్న కాళీ స్థలం సర్వేనంబర్ : 64/1 ప్రభుత్వ స్థలని కొంతమంది కబ్జా చేయడానికి చుస్తునారు. కాబట్టి ఇపుడు ఉన్న కార్పొరేటర్ మినీ ఫంక్షన్ హాల్ కట్టిస్తాము అని మాట ఇచ్చారు,ఇప్పటివరకు మినీ ఫంక్షన్ హాల్ ఊసే లేదు. మా బీ.ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కోరేది ఒక్కటే మీరు ఇచ్చిన మాట ప్రకారం ఫంక్షన్ హాల్ పనులు వెంటనే ప్రారంభించాలి లేదా మేము నిరాహార దిక్ష చేస్తాము అని ప్రభుత్వనికి చెప్పడం జరిగింది. తదుపరి ఆరంభ టౌన్షిప్ లో ఉన్న ఖాళీ స్థలాన్ని వేలంపాట వేస్తున్నారు అని మా దృష్టికి వచ్చింది. మేము చెప్పేది ఒకటే దేశానికి యువత వెన్నుముక అని అంటారు. యువతని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి,ఇక్కడ ఉన్న కాళీ స్థలం లో పొద్దున లేవగానే పెద్దలు వృద్దులు, వాకింగ్ చేస్తారు, చిన్న పిల్లల నుండి పేదల దాకా ఇది అందరికి ఉపయోగ పడే స్థలం కాబట్టి కొంచం ప్రభుత్వం దీనిని పట్టించుకుని దయచేసి ఈ స్థలం ని వేలంపాట పనులు మానుకోవాలి. ఇంకొకటి కాళీ స్థలం లో గుంత తీసిపెట్టారు అనుకోకుండా ఎవరైనా దానిలో పడి ఏమైనా జరుగుతే ప్రభుత్వమే బాధ్యత వహించాలి.ఇక్కడ





శనివారం,ఆదివారం రోజున సుమారు 70 నుండి 100 పిల్లలు దాకా ఆటలు ఆడుకునే గ్రౌండ్ దాని కమర్షియల్ చేయకండి అని ప్రభుత్వం ని కోరుతున్నాము. వేరే పార్టీ పెద్దలు కూడా దీని గురించి ఆలోచించి పెద్దమనసుతో ఈ స్థలాన్ని నలుగురికి ఉపయోగపడేలా చూడాలని ప్రభుత్వానికి అభ్యర్థన చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కే ఎన్. రాములు, శ్రీకాంత్ యాదవ్, బుయ్య మల్లేష్ గౌడ్,గడ్డం శ్రీనివాస్, స్వామినాథన్, ప్రభాకర్ గౌడ్, గంగాధర్ గౌడ్, మున్న, కొండకల్ శ్రీనివాస్,శంకర్, కృష్ణ, శివాజీ, సాయినందన్ ముదిరాజ్, మారోజు పవన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

## డి ఐ ఈ ఓ భాను నాయక్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ తెలిపారు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సిఎస్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ఓ రియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు జిల్లాలో ఈనెల 22వ తేదీ నుంచి ఫస్ట్ ఫేస్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు విద్యార్థులుమొదటిసంవత్సరం రెండవసంవత్సరం ఫెయిల్ అయిన వారు మరియు ఇంప్రూవ్మెంట్ రాసే విద్యార్థులు 8600 మంది ఉన్నారని తెలిపారు వారికోసం ఇరవై ఒక్క పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కేంద్రానికి సిఎస్డివోలనునియమించ ామన్నారుజిల్లాలో పరీక్షలనుసజా వుగానిర్వహించేందుకుఅధికారులకు సూచనలు చేశామన్నారు సూర్యాపేట జిల్లా



కేంద్రంలో 8 పరీక్షా కేంద్రాలు కోదాడలో ఐదు పరీక్షా కేంద్రాలు హుజూర్నగర్ లో రెండు తుంగతుర్తి రెండు, మఠంపల్లి నేరేడుచర్ల తిరుమలగిరి మఠంపల్లి లో ఒక్కొక్క పరీక్షా కేంద్రం ఏర్పాటుచేసినట్లువివరించారు. వివిధ పరీక్ష కేంద్రాలకు నియమించిన అధికారులు పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలన్నారు పరీక్షల తండ్రి కోసం రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నలుగురు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించమన్నారు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు ద్వారా పరీక్షల నిర్వహణను తనిఖీ చేస్తామని చెప్పారు జిల్లా కలెక్టర్ చైర్మన్గా ఏర్పాటు చేసిన జిల్లా పరీక్షల కమిటీ ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలనుపరిశీలిస్తామన్నారు. విద్యార్థుల కోసం తాగునీరు, పరీక్ష హాల్లో ఫ్యాన్లు టాయిలెట్ సౌకర్యాలు పరీక్షలఅధికారులు చూడాలన్నారు తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన కళాశాలలకు ఇప్పటికే తగు సూచనలు చేశామన్నారు ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య మరియు జాయింట్ సెక్రెటరీ ఆదేశానుసారం జిల్లాలో 15 రోజుల ఆన్లైన్ తరగతులు, అధ్యయనతరగతులుపరీక్షలు వచ్చే ముఖ్యమైన ప్రశ్నల వివరాలు ఫెయిల్ అయిన విద్యార్థులకు తెలిపి పరీక్షలకు సిద్ధం చేశామన్నారు ఇప్పటికీ కళాశాలలో ఆన్లైన్ తరగతులునిర్వహిస్తున్నామని పేర్కొన్నారుపరీక్షలనిర్వహణకు ప్రభుత్వ ప్రైవేటు




కళాశాలల యాజమాన్యాలు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు ఎండాకాలంకావునవిద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆయా కళాశాలలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిసి సభ్యులు సీనియర్ ప్రిన్సిపల్ రాజమోహన్ సీనియర్ అజ్ఞాపకులు జి లక్ష్మయ్య నడిగూడెం ప్రిన్సిపల్ విజయ నాయక్, జి జే ఎల్ ఏ జిల్లా అధ్యక్షుడు వి డి ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# వెరిఫికేషన్ మరింత వేగంగా జరగాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడానికి.... రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది... దీనికి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాగా... క్షేత్ర స్థాయి లో పరిశీలన జరుగుతోంది. ఈ నేపథ్యంలో... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం అన్ని మండలాల ఎంపీడీఓ లతో జూమ్ మీటింగ్ ద్వారా వెరిఫికేషన్ కి సంబందించి పలు సూచనలు జారీ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతీ మండలం వారీగా వచ్చిన దరఖాస్తు లను సమీక్షిస్తూ ... ఎంత మేరకు వెరిఫికేషన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకంకి సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలని తెలిపారు. ఈ సమావేశం లో ఎస్సి కార్పొరేషన్ ఈడి మాధవి లత, బీసీ సంక్షేమ అధికారి రవీందర్ పాల్గొన్నారు.



# లారీలను కొనుగోలు కేంద్రాలలో వెయిటింగ్ చేపించకూడదు.

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సూచించారు. శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే పెన్ పహాడ్ మండలం అనాజీపురం, పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అనంతారం, మోతే మండలం రావిపహాడ్,శ్రీ ఆంజనేయ ఎం ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే భీక్యాతండా , ఆత్మకూరు (ఎస్) మండలం తుమ్మల పెన్ పహాడ్ పి ఎ సి ఎస్ కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం తూర్పాల పోసి శు భ్రపర్చిన తదుపరి కాంటా వేయాలని తెలిపారు. లోడ్ వేయటానికి సరిపోను బస్తాలు కాంటా వేయగానే లారీలను రప్పించుకోవాలనీ కాంటా వేయకముందే లారీలను పిలిపిస్తే లారీలు వెయిటింగ్ చేయాల్సి వస్తుందని తెలిపారు.రికార్డులు పరిశీలించి ఇప్పటి వరకు అనాజీపురం నుంచి 11892.64 క్వింటాలు, అనంతారం నుండి 12247.60 క్వింటాలు, రావిపహాడ్ నుండి 5900 క్వింటాల ధాన్యం, భీక్యతండా నుండి 9870 క్వింటాలు, తుమ్మల పెన్ పహాడ్ 19000 క్వింటాల ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకి తరలించటం జరిగిందనితెలిపారు.కొనుగోలు కేంద్రంలాలో రైతులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. రాత్రి అనుకోకుండా వర్షాలు కురుస్తునందున వడ్లపై టార్పాలిన్ కప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ తహసీల్దార్ లాలు,మోతే డి టి లావణ్య,ఎ ఓ అరుణ, ఎ పి యంలు వెంకయ్య, అజయ్,ఏ ఈఓ. ఝాన్సీ,సెంటర్ఇంచార్జిలు ధనలక్ష్మి,లక్ష్మారెడ్డి, రామకృష్ణ,పద్మ, యమున, సంఘం సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# కాల్పుల విరమణలో సమాధానం లేని సవాళ్లు

## సంపాదకీయం...

సరిహద్దులకు ఇరువైపులా వున్న ప్రజలకు ఉపశమనం లభించింది. భారత్ పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు సాగిన సైనిక సంఘర్షణ మే 10వ తేదీ మధ్యాహ్నానికి ముగింపుకొచ్చింది. అయినా సరే రాత్రి పొద్దుపోయాక కూడా తుపాకీ మోతలు వినిపించాయి. అయితే తర్వాత ఇరు దేశాల డిజిఎంవోలు కాల్పుల విరమణ జరిగిందని ధృవీకరించారు. యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి సద్దుమణిగాయని వెల్లడించారు. ఏమైనా ఈ మూడు వారాలు దక్షిణాసియాలో నాటకీయమైన పరిణామ క్రమాన్ని ఆవిష్కరించాయి. ఒక వినాశకర పోకడను వెల్లడించాయి. 26 మంది అమాయకులను బలిగొన్న అమానుష హత్యాకాండతో ఈ ఈ ఘటనల పరంపర మొదలైంది. అమాయకులైన ఆ పర్యాటకులను కాపాడేందుకు ప్రాణాలే త్యాగం చేసిన స్థానిక కాశ్మీరీ అశ్వికుడు కూడా వారిలో వున్నాడు. పర్యాటకులనే లక్ష్యంగా చేసుకుని మత విశ్వాసాన్నిబట్టి ఎంపిక చేసుకుని టెర్రరిస్టులు ఈ హత్యాకాండకు పాల్పడ్డారన్నది స్పష్టమే. లష్కరే తోయిబా ఈ దాడి వెనక వున్నదనీ, హంతకులతో వారు టెలిఫోన్‌లో మాట్లాడుతున్నారని సైన్యం విడుదల చేసిన స్పష్టమైన సాక్ష్యాధారాలు చెబుతున్నాయి. అప్పటికీ ఇంకా సందేహాలేమైనా మిగిలివుంటే-వాటికీ ఆస్కారం లేకుండా పాక్ పాలక వ్యవస్థ గౌరవ లాంఛనాలు ప్రదర్శించిన టెర్రరిస్టుల చిత్రపటాలు కూడా తర్వాత సాగిన సైనిక చర్యలో లభ్యమైనాయి.

### అటు మద్దతు.. ఇటు విద్వేషం..

ఈ విధంగా వాస్తవాలేమిటో నగంగా బయటపడ్డాక శిక్షించే చర్య తీసుకోవడం తప్ప మరో అవకాశమేదీ లేకుండా పోయింది. ఈ



ఘటనపై చాలా సహేతుకమైన ఆగ్రహంతో రగిలిపోయిన ప్రజలు ప్రస్ఫుటమైన ఐక్యతతో నిలవడం కనిపించింది. టెర్రరిజంపై చర్య తీసుకోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలు ప్రభుత్వానికి మద్దతు నిచ్చాయి. అదే సమయంలో అది టెర్రరిస్టులపై చర్యగా తప్ప పూర్థి స్థాయి యుద్ధంగా వుండరాదని కూడా అత్యంత విశదంగా స్పష్టం చేశాయి.సరిగ్గా ఈ సమయంలోనే కాశ్మీరీలకు, ప్రత్యేకించి ముస్లింలకు వ్యతిరేకంగా ఒక విద్వేష ప్రచారం మొదలైంది. చాలా కాలంగా పెంచి పోషించిన విద్వేష యంత్రాంగం రంగంలోకి దిగింది. ముస్లింలు, ఇంకా ఆ మాటకొస్తే పూర్తిస్థాయి యుద్ధం గురించి వ్యతిరేకంగా మాట్లాడిన వారెవరైనా సరే అలాంటి వారందరినీ లక్ష్యంగా చేసుకొని దాడి ప్రారంభమైంది. నిజానికి ఇది చాలా కాలం కిందటే జరగి వుండవలసింది.అయితే సైనిక బలగాలు తమ లక్ష్యం టెర్రరిస్టు యంత్రాంగాన్ని విధ్వంసం చేయడం తప్ప పాకిస్తాన్ ప్రజల పైన గాని, పాలక వ్యవస్థ పైన గాని దాడి కాదన్న అంశాన్ని నొక్కి చెప్పేలాగా వ్యవహరించినందుకు ధన్యవాదాలు చెప్పాలి. అందువల్లనే సైనిక బలగాల ప్రతినిధులు మీడియాతో మాట్లాడినప్పుడు వృత్తిపరంగా తమ లక్ష్యాలను నొక్కిచెబుతూనే మాట్లాడారు. సహజంగా దీనివల్ల విద్వేష ప్రచారకుల కోపం కట్టలు తెంచుకుంది. ప్రభుత్వాన్ని నడిపించే రాజకీయ నాయకత్వం ఈ విద్వేష చర్యల పట్ల నోరు విప్పకపోవడం ఒక ప్రమాదకర లక్షణంగా స్పష్టమైంది.సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు సైనిక కార్యకలాపాలు ముగిసిపోవాలని తహతహలాడుతున్నారు. దేశం ఇతర ప్రాంతాల్లోనూ ప్రజలు, సామాన్యులు నష్టపోతున్నారు. పూంచ్, రాజౌరి ప్రాంతాల్లోని ప్రజలు దీనివల్ల కడగండ్లపాలయ్యారు. విద్యార్థులు, వలస కార్మికులు అందరి కంటే ఎక్కువగా దెబ్బతిన్నారు. అంతిమంగా పరిస్థితులు చేయి దాటక ముందే కాల్పుల విరమణ అమలు చేయాల్సి వచ్చింది.

### పార్లమెంటు చర్చకు నిరాకరణ

సరిగ్గా ఈ సమయంలో అసలు రహస్యం బహిర్గతమైంది. అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన ప్రభుత్వ మధ్యవర్తిత్వంతో ఇరుపక్షాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్వీట్ చేశారు. ఇది భారత ప్రభుత్వాన్ని ఇరుకులో పెట్టింది. ప్రత్యేకించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండుసార్లు జరిగిన అఖిలపక్ష సమావేశాలకు హాజరు కాకపోవటం ఇందుకు తోడైంది. దీనిపై ప్రభుత్వం చెప్పే కథనం ఒప్పించేదిగా లేదు. ఈ నేపథ్యంలో ఈ మొత్తం పరిణామ క్రమాన్ని పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపి చర్చించాలనే కోర్కె ప్రతిపక్షాల నుంచి వచ్చింది. ఇందుకు ప్రభుత్వం వెనకడుగు వేస్తున్నది. పార్లమెంటు భవనంలో మెట్లకు శిరసాభివందనం చేసి, దాన్ని ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించి, వినయ విధేయతలు ప్రకటించి, ప్రధానిగా ప్రయాణం ప్రారంభించిన నరేంద్ర మోడీ ఇప్పుడు మాట్లాడటం లేదు. ఈ మార్పు ఎందుకు వచ్చిందో తెలియడానికి మనం గత పదేళ్ల చరిత్ర మొత్తంలోకి వెళ్ళనవసరం లేదు. అయితే పార్లమెంట్ సమావేశాలు జరపాల్సిన ఆవశ్యకత మాత్రం మాసిపోయేది కాదు. ట్రంప్ సామ్రాజ్యవాద తరహా ప్రకటన మోడీ ఘన భంగిమలకు తూట్లు పొడిచింది.ఏది ఏమైనా ప్రభుత్వం కదలిక చూపక తప్పని పరిస్థితి ఇది. అయితే ప్రతిపక్షం నుంచి మద్దతు ఉన్నప్పటికీ ప్రభుత్వం పార్లమెంటును ఎదుర్కోవడానికి జంకుతున్నది. కార్యశీల ప్రజాస్వామ్య వ్యవస్థలో ముందుకు వచ్చే ప్రశ్నలకు అవకాశమివ్వడం లేదు.

### మళ్లీ దెబ్బతీసిన ట్రంప్, పాక్‌కు ఆశీస్సులు

ఈ సమయంలో ఇరకాటం నుంచి బయట పడటానికి ప్రధాని పార్లమెంటును పక్కకు పెట్టి నేరుగా దేశాన్ని ఉద్దేశించి మాట్లాడే మార్గం ఎంచుకున్నారు. అయితే ఆ తర్వాత ప్రధాని ప్రియతమ నేస్తమైన డోనాల్డ్ ట్రంప్ నుంచే తిరుగులేని ఎదురు దెబ్బ తగిలింది. కాల్పుల విరమణకు దారి తీసిన ఘటనల క్రమాన్ని ఆయన బట్టబయలు చేశారు. సైనిక శత్రుత్వాల తీవ్రతను భారత పాకిస్తాన్ ప్రభుత్వాలు రెండూ గుర్తించక తప్పని పరిస్థితిని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ నుంచి వచ్చిన ఈ రెండు జోక్యాలు ప్రభుత్వం ప్రభుత్వం ఒత్తిడికి తట్టుకోలేకపోయిన అసహాయతను బహిర్గతం చేశాయి.

# రోడ్లపై మురుగు... పాదాచారులకు ఇక్కట్లు

**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, స్థానికులు**

**మండల కేంద్రంలో లో అస్తవ్యస్తంగా పారిశుధ్య వ్యవస్థ**

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రోడ్డుపై మురుగు నీరు పారుతుండటంతో మండల పరిధిలోని కొమ్మాయిగూడెం రోడ్డు అధ్వానంగా మారింది. పట్టించుకోవాల్సిన అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో రోడ్డుపైనే మురుగు నిలుస్తోంది. దాంతో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. రోగాలు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, నిత్యం పోలీస్ స్టేషన్, హాస్పిటల్ కు హైదరాబాద్ వెళ్లే వారు ,




కొమ్మాయి గూడెం వెళ్లే వారు ఈ రోడ్డు నుంచే వెళుతుంటారు. మురుగు నిలుస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ లో సుమారు రూ. లక్షల వార్షిక ఆదాయం ఉన్నా... ఆ మొత్తాన్ని దేనికి ఖర్చు పెడుతున్నారో తెలియడం లేదు. ప్రతి ఇంటికి నీటి, ఆస్తి తదితర పన్నులతో ఎడాదికి లక్షలకు పైగా గ్రామ పంచాయతీ సిబ్బంది వసూలు చేస్తున్నారు. వాటితో పాటు భవనాల నిర్మాణాలు అనుమతులకు వేల రూపాయలు పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారు. ఇంత ఆదాయం వస్తున్నా గ్రామ పంచాయతీ అధికారులు కనీసం డ్రైనేజీ సమస్య పరిష్కరించలేదని పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. భవిష్యత్తులో ప్రజలకు, వాహనదారులకు, ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు మురికి కాలువలు నిర్మించలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎలా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే.

# పొంగి పొర్లుతున్న మురికి నీరు

**-సెల్లార్లలో చేరడం తో చెడిపోయిన వాహనాలు..**

**- గుడిలోకి చేరిన మురికి నీరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు..**



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

నెలలు కాదు, సంవత్సరాల తరబడి మురికి నీటి ప్రవాహం వల్ల ఇబ్బందులు తప్పడం లేధు. ముందు చూపు లేని అధికారుల నిర్వాకం వల్ల సమస్య పరిష్కారం కావడం లేదని మియాపూర్ గ్రామస్తులు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ 108 డివిజన్ లో గల హనుమాన్ టెంపుల్ రోడ్ నుండి టాకీ టౌన్ వరకు పొంగిపొర్లతున్న డ్రైనేజి సమస్యను పరిష్కరించడం లేదని గ్రామస్తులు అధికారులకు పత్రికా ముఖంగా పిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మియాపూర్ గ్రామంలో హనుమాన్ టెంపుల్ నుండి టాకీటౌన్ వరకు గల ప్రధాన రోడ్డులో గత 15 రోజుల నుండి డ్రైనేజీ పొంగిపొర్లుతుందనీ, తద్వారా సెల్లార్లకు నీళ్ళు వచ్చి స్థానిక ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారనీ తెలిపారు. అంతేకాకుండా అనాదిగా పూజిస్తున్న గ్రామ దేవత ఆలయంలోకి మురుగునీరు వెళ్ళి నిలవడంతో గ్రామస్థులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెనువెంటనే ఈ సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల తమ ఆఫీసు ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను వెనువెంటనే పరిష్కరిస్తారని ఆశిస్తున్నామనీ తెలిపారు.

గ్రామ దేవత దేవాలయం మునిగింది గ్రామస్తులు

తాము దైవంగా భావించే గ్రామ దేవత మురికి నీటిలో మునిగితే గ్రామానికి అరిష్టమని, తాము దైవంగా భావించే దేవాలయం లోకి నీరు వస్తే కూడా అధికారులు పట్టించుకోక పోవడం తమకు ఆగ్రహం తెప్పించిందని అన్నారు.

### విలువైన వాహనాలు



### దెబ్బతిన్నాయి....

సెల్లార్లలో నిలిపి ఉంచిన తమ విలువైన వాహనాలు మురికి నీరు చేరడం తో విలువైన వాహనాలు దెబ్బతిన్నాయని వాహనదారులు తెలిపారు. గతంలో ఎన్నోసార్లు ఈ విషయం పై అధికారులకు పిర్యాదులు చేసినప్పటికి వారు పట్టించుకోలేదని అన్నారు. స్పందించి చర్యలు తీసుకొని మురికి నీటి సమస్యకు పరిష్కారం చూపకపోతే ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని మియాపూర్ వాసులు హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ముంబయిలో ఇకపై టికెట్లు ఎవరిని అడగాలో తెలుసు'

## మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్

**అక్షిత ప్రతినిధి :**

ప్రతిష్ఠాత్మక వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు టీమ్ఇండియా స్టార్ రోహిత్ శర్మ పేరు పెట్టడంపై తోటి క్రికెటర్లు, మాజీలు అతడికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ రోహిత్?కు అభినందనలు తెలిపాడు. రోహిత్ క్రికెట్?లో సాధించిన విజయాలకు సరైన గుర్తింపు లభించిందని అన్నాడు. అలాగే ఇప్పట్నుంచి టికెట్లు ఎవరిని అడగాలో తనకు తెలుసు అంటూ సరదాగా పేర్కొన్నాడు.'హేయ్ రోహిత్ వాంఖడే స్టేడియంలోని ఈ స్టాండ్స్?కు ఎన్నో సిక్స్‌లు పంపించావు. అందుకే స్టేడియంలో ఈ రోజు నీ పేరిట ఒక స్టాండ్ వచ్చింది. ప్రపంచంలో అత్యుత్తమ స్టేడియాల్లో వాంఖడే ఒకటి. ముంబయి జట్టు, టీమ్ఇండియాకు నువ్వు అందించిన సేవలకు ఇది నీకు దక్కిన రివార్డ్. ఈ గౌరవానికి నువ్వు పూర్తి అర్హుడివి. ఇదే గ్రౌండ్?లో మళ్లీ మళ్లీ ఆడాలని నువ్వు కోరుకుంటావు. నీకు, నీ కుటుంబ సభ్యులకు ఇవి అద్భుతమైన క్షణాలు. ఈ రోహిత్ శర్మ స్టాండ్?లోకి నువ్వు మరెన్నో సిక్స్‌లు పంపించాలని కోరుకుంటున్నా' అని ద్రవిడ్ పేర్కొన్నాడు. ఇక చివర్లో ముంబయిలో తనకు ఎప్పుడైనా టికెట్లు కావాల్సి వస్తే ఎవరిని అడగాలో నాకు తెలుసంటూ అంటూ ద్రవిడ్ ఫన్నీగా అన్నాడు. ఈ వీడియోను ముంబయి ఇండియన్స్ తమ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్?లో షేర్ చేసింది. కాగా, శుక్రవారం వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్?కు అధికారికంగా రోహిత్ శర్మ పేరు పెట్టారు. ముంబయి క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని గ్రాండ్?గా నిర్వహించింది. ఈ ఈవెంట్?కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, రోహిత్ తల్లిదండ్రులు గురునాథ్‌శర్మ, పూర్ణిమ హాజరయ్యారు.

# ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది

**అక్షిత ప్రతినిధి :**

2025 ఐపీఎల్ పునః ప్రారంభానికి అంతా సిద్ధమైంది. శనివారం చిన్నస్వామి వేదికగా కోల్?కతా నైట్?రైడర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. అయితే మిగిలిన టోర్నమెంట్? కోసం ఫారిన్ ప్లేయర్లు ఎవరెవరు అందుబాటులో ఉండనున్నారో అనే దానిపై ఇప్పుడిప్పుడే స్పష్టత వస్తోంది. ఇప్పటికే పలువురు భారత్?లో ల్యాండ్ అవ్వగా, మరికొందరు ట్రావెలింగ్?లో ఉన్నారు. ఇంకొందరు రావడం లేదని తేల్చి చెప్పేశారు. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ సోషల్ మీడియాలో షేర్ చేసిన పోస్ట్? వైరల్?గా మారింది.మిగిలిన టోర్నీకి ఫారిన్ ప్లేయర్లు లేకపోతే ఎలా? అంటూ కొందరు సోషల్ మీడియాలో పోస్ట్?లు పెడుతున్నారు. ఓవర్సీస్ ప్లేయర్లు ఉంటే మజా వస్తుందని కామెంట్ చేస్తున్నారు. అయితే అటువంటి పోస్ట్?లకు పంజాబ్ కింగ్స్ అదిరే రిప్లై ఇస్తూ ఓ వీడియో పోస్ట్ చేసింది. 'ప్రతిభ ఉన్నవాళ్లకు ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుంది' అని క్యాప్షన్ రాసుకొచ్చింది. ఇద్దరు యవకులు ఫారిన్ ప్లేయర్లు రిటర్న్ రావడం గురించి గాబరాగా మాట్లాడుకుంటారు. ఎవరెవరు వస్తున్నారు, ఎవరు రావడం లేదు అంటూ లెక్కలేస్తూ చర్చించుకుంటారు. ఈ క్రమంలోనే కొందరు క్రికెటర్ల పేర్లు తీసుకోని ఫలానా వాళ్లకు రిప్లేస్?మెంట్ ఎవరు? టోర్నీ ముగిసేదాక ఉండేదెవరు? అని అంటుండగా మధ్యలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఎంట్రీ ఇస్తాడు. 'మీరు చెప్పిన ఫారిన్ ప్లేయర్లంతా టాలెంటెడ్ క్రికెటర్లే. కానీ, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్. అర్థమైందా?' అని వాళ్ల కన్?ఫ్యూజన్?కు ఫుల్? స్టాప్ పెడతాడు. అంటే ఫారిన్ ప్లేయర్లు వచ్చినా, రాకపోయినా ఐపీఎల్ టోర్నీ అనేది అస్సలు ఆగదు. వాళ్లపై ఆధారపడి టోర్నీ నిర్వహించడం లేదు అనే ఉద్దేశంలో అయ్యర్ అలా అన్నట్లు అర్థమవుతోంది. ఈ వీడియోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఓవర్సీస్ ఆటగాళ్లు రాకపోతే, మన కుర్రాళ్లకు అవకాశం దక్కుతుందని కామెంట్ చేస్తున్నారు.కాగా, భారత్- పాకిస్థాన్ మధ్య ఇటీవల తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా బీసీసీఐ మే 09న ఐపీఎల్?ను వాయిదా వేసింది. ప్రస్తుతం వాతావరణం సద్దమణిగినందున టోర్నీని మళ్లీ మొదలు పెట్టనుంది. ఈ టోర్నీలో ఇంకా 17 (లీగ్, ప్లేఆఫ్స్ కలిపి) మ్యాచ్?లు నిర్వహించాల్సి ఉంది.



# ఐఫోన్ ధర వాచిపోద్ది

## యాపిల్‌కు 'మేక్ ఇన్ యూఎస్' కష్టాలు

## అమెరికాలోనే ఉత్పత్తి చేయాలని ట్రంప్ ఒత్తిడి

## ధర మూడింతలవుతుందన్న అంచనాలు

## భారత్‌సహా ఆసియా దేశాల్లోనే చౌకగా తయారీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

టెక్నాలజీ దిగ్గజం యాపిల్‌ను అమెరికాకు తెచ్చేందుకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నం చాలాచాలా ఖరీదైనదిగానే కనిపిస్తున్నది. అవును మరి.. ట్రంప్ పుణ్యమాని యాపిల్‌కు 'మేక్ ఇన్ యూఎస్' కష్టాలు వచ్చిపడ్డాయిప్పుడు. భౌగోళిక, రాజకీయ వ్యూహాల దృష్ట్యా చైనా నుంచి భారత్‌కు తమ తయారీని మార్చాలనుకున్న అమెరికన్ కంపెనీ యాపిల్‌కు ట్రంప్ రూపంలో ప్రధాన అవరోధం ఏర్పడుతున్నది. అమెరికా సంస్థలు స్థానిక ఉత్పాదకతకే ప్రాధాన్యం ఇవ్వాలంటూ అక్కడి కార్పొరేట్లపై గత కొద్ది రోజులుగా ప్రెసిడెంట్ ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. దీంతో యాపిల్ తల పట్టుకుంటున్నది.

### ఇదీ సంగతి..

యాపిల్ ఉత్పత్తులు ప్రస్తుతం 80 శాతం చైనాలోనే తయారవుతున్నాయి. దీనివల్ల అక్కడ దాదాపు 50 లక్షల మందికి ఉద్యోగ-ఉపాధి అవకాశాలూ లభిస్తున్నాయి. అయితే గత కొన్నేండ్లుగా చైనా పరిస్థితులు తమకు ప్రతికూలంగా మారుతున్నాయని భావిస్తున్న కంపెనీలు.. ఇతర ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెడుతున్నారు. ఈ క్రమంలోనే భారత్‌పై యాపిల్ దృష్టి సారించింది. అయితే గతంతో పోల్చితే ఇప్పుడు మారిన అమెరికా అవసరాలు, ప్రాధాన్యాలు, లక్ష్యాల వల్ల యాపిల్ స్వదేశానికే రావాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. గురువారం ఆ సంస్థ సీఈవో టిమ్ కుక్‌తో జరిగిన సంభాషణల్లోనూ ట్రంప్ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. భారత్‌లో విస్తరణ ఆలోచనల్ని మానుకోవాలని కుక్‌కు ట్రంప్ సూచించారు. కానీ ఇది యాపిల్‌కు ఏమాత్రం ఇష్టం లేకుండా ఉన్నది. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గితే భీకర నష్టాలు తప్పేలా లేవు.

### ధరలు కొండెక్కుతాయ్

యాపిల్ ఉత్పత్తుల్లో ప్రధానమైనది ఐఫోన్. ఇటీవలికాలంలో ఐఫోన్ అమ్మకాలు బాగా పెరుగుతూపోతుండగా, ఆసియా దేశాల్లోనైతే వీటి వినియోగం విపరీతంగా పెరిగిందనే చెప్పాలి. దీంతో ఇన్నాళ్లూ మార్కెట్ లీడర్లుగా ఉన్న సామ్‌సంగ్ తదితర సంస్థలకు యాపిల్ గట్టి పోటీనిస్తున్నదిప్పుడు. అయితే యాపిల్ తమ ఉత్పత్తిని అమెరికా ప్రధాన కేంద్రంగా నడిపిస్తే.. ఐఫోన్ ధరలు పెరగడం ఖాయమన్న అంచనాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ప్రస్తుతం వెయ్యి డాలర్లుగా ఉన్నది.. 3వేల డాలర్లకు చేరవచ్చని అంటున్నారు. భారతీయ కరెన్సీలో ఐఫోన్ రేటు రూ.85,000 నుంచి ఏకంగా రూ.2.55 లక్షలకు చేరుతుంది. ఇదే జరిగితే యాపిల్ అమ్మకాలు తీవ్రంగా ప్రభావితం అవుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్, చైనా, వియత్నాం వంటి ఆసియా దేశాలతో పోల్చితే అమెరికాలో ఉత్పాదక వ్యయం చాలాచాలా ఎక్కువ. ఉద్యోగుల జీతాలు, ప్లాంట్ల నిర్వహణ ఖర్చులు, ముడి సరకు వ్యయం వంటివి అన్నీ పెరిగిపోతాయని ఎంసీసీఐఏ డైరెక్టర్ జనరల్ ప్రశాంత్ గిర్బనే అంటున్నారు. ఒకవేళ ట్రంప్ సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఇచ్చినా ఉత్పాదకత భారమేనన్న అభిప్రాయాలున్నాయి. అందుకే ట్రంప్ ప్రతిపాదనపై యాపిల్ అయిష్టంగానే ఉన్నది. టిమ్ కుక్ సైతం భారత్‌లో తమ నెట్‌వర్క్ విస్తరణ ఉంటుందనే చెప్తుండటం గమనార్హం.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# భారత్‌కు వొడాఫోన్ గుడ్‌బై!

## ఏజీఆర్ బకాయిలపై ప్రభుత్వం సహాయం అందించకుంటే అంతే

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

టెలికాం సేవల సంస్థ వొడాఫోన్ ఐడియా..భారత్‌కు గుడ్‌బై చెప్పేయోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఏజీఆర్‌పై ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే వచ్చే ఏడాది నుంచి టెలికం సేవలు అందించలేమని స్పష్టంచేసింది. బ్యాంకుల వద్ద రుణాలు తీసుకోవడం కష్టతరమవుతు న్నదని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఏజీఆర్ బకాయిలపై స్పష్టతనివ్వాలని, లేకపోతే టెలికం సేవలను పూర్తిగా నిలిపివేయనున్నట్టు వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సీఈవో అక్షయ ముంద్రా డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం కార్యదర్శికి రాసిన లేఖలో పేర్కొన్నారు.ప్రభుత్వ సఫోర్ట్ లేకుండా టెలికాం సేవలు అందించలేమని, ముఖ్యంగా సర్దుబాటు స్థూల ఆదాయం(ఏజీఆర్) విధించిన రూ.30 వేల కోట్లను మాఫీ చేయాలని కేంద్రాన్ని కోరుతున్నది. దీనిపై నిర్ణయం తీసుకోకపోతే వచ్చే ఏడాది నుంచి టెలికాం సేవలు అందించలేమని, ముఖ్యంగా బ్యాంకులు కూడా రుణాలు ఇవ్వడానికి మొగ్గుచూపడం లేదని లేఖలో ఆవేధన వ్యక్తంచేశారు. రూ.30 వేల కోట్ల ఏజీఆర్‌పై సుప్రీంకోర్టులో సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలో విచారణ చేపట్టిన ప్రత్యేక బెంచ్ ఈ కేసు ఈ నెల 19న విచారణకు రానున్నది.

# సీపీఐ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో శనివారం నిర్వహించిన సిపిఐ గ్రామ శాఖ 3వ మహాసభ సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బింగి దుర్గయ్య ఎగురవేశారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు కర్రే ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందే అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ దేశవ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి కష్టజీవుల పక్షపాతి పార్టీగా నిలిచిందన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం వేచరేణి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి

## మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు,వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి కోరారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా యువ నాయకులు వేముల విపుల్ ఆధ్వర్యంలో నకిరేకల్ లో నిర్వహించబోయే జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ టోర్నమెంట్ లో ఆసక్తి గల క్రీడాకారులు ఈరోజు ఆఖరి తేదీ కావున రిజిస్ట్రేషన్ చేసుకొని క్రీడలలో పాల్గొనాలని అన్నారు.రిజిస్ట్రేషన్ కు సంప్రదించవలసిన నెంబర్లు 8008327576,6304194634 నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత, క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని తెలిపారు.

# రేషన్ దుకాణదారుల రాత పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




మిర్యాలగూడ డివిజన్ పరిధిలోనీ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద 30 ప్రభుత్వ చౌక ధర దుకాణల డీలర్ల ఖాళీలకు ఈ నెల 18న స్థానిక కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాత పరీక్షలకు గాను ఏర్పాట్లు పూర్తి చేశామని నల్లగోండ జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఒక ప్రకటనలో తెలిపారు.30 దుకాణాలకు మొత్తం 336 మంది అర్హులు దరఖాస్తు చేసుకోగా వారికి వ్రాత పరీక్ష నిర్వహిస్తున్నామని అమిత్ తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రానికి అర గంట ముందు రావాలని కోరారు. రాత పరీక్షకు 80 మార్కుల లఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నాపత్రం ఉంటుందని, ఇందులో కనీస మార్కులు 32 సాధించిన వారికి 20 మార్కుల మౌఖిక పరీక్ష ఉంటుందనీ తెలిపారు. పరీక్షలు కేంద్రాలను పర్యవేక్షిస్థామన్నారు.

# దుండిగల్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో చెత్త వాహనాలు పెట్టిస్తానని.మోసం చేసిన దుండిగల్ మునిసిపల్ అవుట్ సోర్స్ సిబ్బంది పై కేసు నమోదు...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో చెత్త బండ్లను ఏర్పాటుచేయిస్తా అని నమ్మబలికి రూ 1,50,000/- వసూలు చేసిన మునిసిపల్ సిబ్బందిపై కేసు నమోదు. దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో గార్బేజ్ వర్కర్‌గా పనిచేస్తున్న కడమంచి కృష్ణ (26) శనివారం సాయంత్రం దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే ఐదు నెలల క్రితం దుండిగల్ కు చెందిన సిద్ధార్థ్ (32) దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో కాన్ట్రాక్ట్ ఎంప్లాయిగా పనిచేస్తున్న ఇతను, గార్బేజ్ వాహనాల నిర్వహణకు సంబంధించి ఓ నకిలీ ఒప్పందం చేశాడని పేర్కొన్నాడు. కృష్ణతో పాటు, మరో ఇద్దరు సందుక హరిబాబు మరియు రవికుమార్ తమ స్వంత ఆటోలు మున్సిపల్ పనుల్లో వినియోగించేలా చేసేందుకు సిద్ధార్థ్ రూ.1,50,000/- వసూలు చేశాడు. మొదలు ఓ నెల రోజుల పాటు తమ ఆటోలను గార్బేజ్ కలెక్షన్‌లో వినియోగించినప్పటికీ, ప్రస్తుతం సిద్ధార్థ్ వారిని పనిచేయనివ్వకుండా అడ్డుకుంటున్నాడని, మిగతా కొందరినుంచీ కూడా ఇలాగే డబ్బులు వసూలు చేసి బెదిరిస్తున్నాడని కృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.






# జై,శ్రీ రాం,జై హనుమాన్ జపం నినాదాలతో హోరెత్తిన ఓరుగల్లు దేశాయిపేట్









**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.సాహసానికి నమ్మకానికి భక్తికి నమ్ముకున్న వారి కోసం గుండెల్లో ఆ రూపాన్ని దాచుకొని అకుంఠిత దీక్షతో తను నమ్ముకున్న స్వామి కోసం అహర్నిశలు కృషిచేసి సంజీవని కోసం పర్వతం తీసుకొచ్చి లక్ష్మణుని ప్రాణాలు కాపాడి తల్లి సీతమ్మ కోసం అహర్నిశలు కృషి చేసి దుష్ట రావణుడు సీతమ్మను చెరబట్టేందుకు చేసిన ప్రయత్నాలు అన్నిటిని ధ్వంసం చేసి రాముని విజయంలో ప్రధాన భూమిక పోషించిన రామ భక్తుడు హనుమాన్ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లాలోని దేశాయిపేట వాడ వాడల మొదటి బొడ్రాయి నుంచి చివరి బొడ్రాయి వరకు శోభయాత్రను ఘనంగా నిర్వహించారు జై హనుమాన్ నినాదాలతో వాడలు కోరెత్తాయి. ప్రతి ఇంటి నుంచి హనుమాన్ భక్తులకు స్వాగతం పలుకుతూ హారతులు పట్టారు దీక్షతో గత 41 రోజులుగా వారి మాలలు ధరించి నిష్ఠగా పూజలు చేసి,హనుమాన్ చాలీసా పటించి హనుమంతుని కొలుస్తూ సాగిస్తున్న దీక్షలు హనుమాన్ జయంతి తోనే పూర్తి అవుతున్న సందర్భంగా శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్జున పాఠశాలల అధినేత ఆడిపు వెంకటేశ్వర్లు, ఇట్యాల రాజు పటేల్ పాలడుగుల సాత్విక్ భరద్వాజ్, కాల్వల రాజ్ కుమార్, చందనగిరి కుమార్ పాంద్రాల రమేష్ సిద్దేశ్వర్ కళ్యాణ్ సాయి రమేష్ కృష్ణ చందర్ తదితరులు పాల్గొని శ్రీరామనాభ జపంతో హనుమాన్ జయంతి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

# పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి









## విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం

## ఏడుగురు ఎంపిలతో ఏడు బృందాల ఏర్పాటు

## శశిథరూర్, కనిమోళి, సుప్రీయా సూలెలకు చోటు

## థరూర్ పేరను కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ, అక్షిత బ్యూరో :**

భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ -ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు- దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com






# సీతారామం నటి కారులో దొంగతనం.. విలువైన నగలు అపహరణ

ఈ మధ్య దొంగలు యదేచ్ఛగా దొంగతనాలకి పాల్పడుతున్నారు. ఎంత జాగ్రత్త వహించిన వస్తువులు అపహరణకి గురి అవుతున్నాయి. ఈ క్రమంలో నటి రుక్మిణి విజయ్ కుమార్ కారులో వజ్రపు ఉంగరాలు సహా 23 లక్షల విలువైన వస్తువులు దొంగిలించబడడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా, కప్పన్ పార్క్ పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు. బెంగళూరులో టాక్సీ డ్రైవర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ మస్తాన్ దొంగతనం చేసినట్టు తేలగా, దొంగిలించబడ్డ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే మే 11న ఉదయం రుక్మిణి వాకింగ్ కి వెళ్ళినప్పుడు చిన్నస్వామి మైదానం 18వ గేట్ దగ్గర తన కారుని పార్క్ చేసి లోపలికి వెళ్ళింది. అప్పుడు కారులో ఖరీదైన హ్యాండ్ బ్యాగ్, పర్స్, రెండు వజ్రపు ఉంగరాలు, రోలెక్స్ వాచ్ లాంటి విలువైన వస్తువులు ఉన్నాయట. అయితే ఆమె కారు పార్క్ చేశాక హడావిడిగా లాక్ వేయకుండానే వెళ్లింది. ఇక దీనిని అవకాశంగా తీసుకున్న టాక్సీ డ్రైవర్ మస్తాన్ కారులోని వస్తువులను దొంగిలించాడు. దాంతో రుక్మిణి కప్పన్ పార్క్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.



# హే తారక్.. ఆ రోజున ఏం జరగబోతుందో తెలుసా?..

దేశమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో 'వార్ 2' ఒకటి. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రానున్న ఈ అడ్వెంచరస్ థ్రిల్లర్‌లో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఈ నెల 20న తారక్ పుట్టిన రోజు సందర్భంగా 'వార్2'కు సంబంధించిన అప్‌డేట్‌ని హీరో హృతిక్ రోషన్ తన ఎక్స్(ట్విటర్) ద్వారా అందించారు. 'హే తారక్.. ఈ ఏడాది మే 20న ఏ అప్‌డేట్ రాబోతుందో? అసలు ఏం జరగబోతుందో నీకు తెలుసా?.. నువ్వు అస్సలు ఊహించలేవ్.. మీరంతా సిద్ధంగా ఉండండి..' అంటూ హృతిక్ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. ఎన్టీఆర్ పుట్టినరోజైన ఈనెల 20న ఈ సినిమా గ్లింప్స్, లేక ట్రైలరో ఏదో ఒకటి విడుదల చేయనున్నట్టు హృతిక్ చెప్పకనే చెప్పారు. దాంతో మే 20 కోసం తారక్ అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.







# స్కూల్ రోజులు గుర్తుకొచ్చాయి!

'నిర్మాతలు వరుసగా ఎందుకు సినిమాలు చేస్తారో ఇప్పుడర్థమైంది. ప్రేక్షకుల్ని నవ్వించాలన్నదే వారి లక్ష్యం. ఈ సినిమా షూటింగ్ టైంలో నాకు స్కూల్ రోజుల్లోని వేసవి సెలవులు గుర్తుకొచ్చాయి. మాకు ఎలాగైనా సినిమా చూపించాలని అమ్మ తపన పడేది. థియేటర్‌లో సినిమా చూస్తూ అన్నయ్యతో గొడవపడటం, సినిమా గురించి అదే పనిగా చర్చించుకోవడం%ఇలాంటి జ్ఞాపకాలను ప్రేక్షకులకు అందించాలనే సంకల్పంతోనే నిర్మాణ సంస్థను స్థాపించాను' అని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. ఆమె నిర్మాతగా మారి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన 'శుభం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ హారర్ కామెడీ మూవీకి ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. శుక్రవారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ పై విధంగా స్పందించింది. నిర్మాతగా మారిన తర్వాత సినిమాను చూసే దృష్టికోణం మారిందని, నటిగా ఉన్నప్పుడు సినిమా రివ్యూల్లో తనకు సంబంధించిన విషయాలను ముందుగా చదివేదాన్నని, ఇప్పుడు అందరి గురించి ఆలోచిస్తున్నానని సమంత తెలిపింది.

# శ్రీవిష్ణుకి మరో రెండు ఆఫర్లిచ్చాను!

'ఈ సినిమా రషెస్ చూసిన తర్వాత శ్రీవిష్ణుని పిలిచి గీతా ఆర్ట్స్‌లో మరో రెండు సినిమాలు చేయాలని చెక్ ఇచ్చాను. నటుడిగా, వ్యక్తిగతంగా అంత బాగా నచ్చాడు. సినిమా బాగుంటే థియేటర్‌కు వస్తామని నిరూపించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అన్నారు అగ్ర నిర్మాత అల్లు అరవింద్. ఆయన సమర్పణలో శ్రీవిష్ణు, వెన్నెల కిషోర్, కేతికశర్మ, ఇవానా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింగిల్'. కార్తీక్‌రాజు దర్శకుడు. విద్యా కొప్పినీడి, భానుప్రతాప, రియాజ్ చౌదరి నిర్మాతలు. శుక్రవారం ఈ సినిమా సక్సెస్‌మీట్ నిర్వహించారు. మండు వేసవిలో నవ్వుల జల్లులా ప్రేక్షకులు ఈ సినిమాను ఎంజాయ్ చేస్తున్నారని అల్లు అరవింద్ ఆనందం వెలిబుచ్చారు. ఈ కథను 15 మంది రిజెక్ట్ చేశారని, వారందరికీ థాంక్యూ (నవ్వుతూ) చెబుతున్నానని, నిజాయితీగా పనిచేస్తే విజయం తథ్యమనే విషయాన్ని ఈ సినిమా నిరూపించిందని శ్రీవిష్ణు అన్నారు. ఈ సినిమా కోసం శ్రీవిష్ణుతో చేసిన జర్నీని మరచిపోలేనని, ఆయనతో మరిన్ని సినిమాల్లో పనిచేయాలనుందని వెన్నెల కిషోర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, కిషోర్ తిరుమల, వివేక్ ఆత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీ రోజుల జ్ఞాపకాల్లో..

'జైలర్' 'నాసామి రంగ' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ భామ మిర్నా మీనన్. ఆమె నటిస్తున్న తాజా తెలుగు చిత్రం 'డాన్ బాస్కో'. రుష్య హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి పి.శంకర్ గౌరి దర్శకుడు. శైలేష్ రమ నిర్మాత. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలో మిర్నామీనన్ పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది. 'పాఠశాల మిత్రుల రీయూనియన్ నేపథ్యంలో సాగే కథ ఇది. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది. వినోదంతో పాటు భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి' అని మేకర్స్ తెలిపారు.



# అందరివాడు... చెరుకూరి

## విజయం... యూనిటీదే

## ఆకాంక్షలకు ప్రతిరూపం...క"మ్యూనిటీ"

## వార్ వన్ సైడే





**నాగోల్, అక్షిత ప్రతినిధి :**

ఆకాంక్షల ప్రతిరూపం.. అందరిని కలుపుకుపోయే తత్వం. కమ్యూనిటీతో మమేకమయ్యే వ్యక్తిత్వం. నీతి నిబద్ధత అతని సొంతం. వినయం... విధేయత... విలక్షణమైన వ్యక్తిత్వం. సౌమ్యుడు... శాంత స్వభావశీలి. ఎంతటి సమస్యనైనా అవలీలగా అర్థం చేసుకొని... అందరి సమన్వయంతో పరిష్కరించే ధీశాలి. నికార్సయిన నిబద్ధతతో ప్రజలకు విశిష్ట సేవలందించడంలో అందేవేసిన చెయ్యి...సహభావన టౌన్ షిఫ్ ఎమరాల్డ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా



యూనిటీ ప్యానల్ నుంచి బరిలో నిలిచిన చెరుకూరి శ్రీనివాస్. యూనిటీ ప్యానల్ విజయంతోనే సి బ్లాక్ సమస్యల సాధనకు మార్గం సుగమం కానుంది. ప్రస్తుత అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ నేత కావలి వెంకటేష్, ఆంజనేయులు తదితరుల నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి ఆయా సమస్యల సాధనకు విశిష్ట కృషి చేస్తుండ్రు. టౌన్ షిప్ లో మౌళిక సదుపాయాల కల్పనకు యూనిటీ ప్యానల్ కృషి విశిష్టం. అధ్యక్షులుగా చెరుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బాణాల సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శిగా అబిద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీగా వి. రాజ శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గణేశ్వరపు రేవంత్ బాబు, అసిస్టెంట్ కోశాధికారిగా తప్పెట నాగరాజులను ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యూనిటీ ప్యానల్ నేతలు కోరుతున్నారు.







## విజయదరహాసం

### సమస్యల సాధనకు "సమిష్టి" కృషి

### యూనిటీ ప్యానల్ భారీ ర్యాలీ

### కావలి వెంకటేష్

ఈనెల 18 న జరుగనున్న సహభావన టౌన్ షిఫ్ ఎమరాల్డ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూనిటీ ప్యానల్ విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ జరిగింది. యూనిటీ ప్యానల్ నుంచి అధ్యక్షులుగా చెరుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బాణాల సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శిగా అబిద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీగా వి. రాజ శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గణేశ్వరపు రేవంత్ బాబు, అసిస్టెంట్ కోశాధికారిగా తప్పెట నాగరాజులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యూనిటీ ప్యానల్ సీనియర్ నేతలు కావలి వెంకటేష్, వి. శ్రీనివాసరావు, ఆంజనేయులు, వెంకట్ తదితరులు కోరారు. ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ప్రగతికి పట్టం కట్టండి... సమస్యల సాధనకు చాలా కృషి చేశాం... ఇంకా చేయాల్సి ఉంది. మిగిలిన సమస్యలను పరిష్కరించుకునేందుకు యూనిటీ (సమిష్టి)గా కృషి చేద్దామంటూ నినదించారు. యూనిటీ ప్యానల్ దే విజయమంటూ విజయ దరహాసం ప్రదర్శించారు.








Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి
ఆదివారం, 18 మే 2025 పేజీలు : 8

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం..



వార్త 8లో

# నాణ్యమైన విత్తనాలు అందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




వార్త 2లో



## మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలి

వార్త 8లో




## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్, ఎమ్మెల్యే

వార్త 8లో

## డగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ తనిఖీలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్ లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ మహిళా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గం, మిర్యాలగూడ పట్టణ భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభలో నియోజకవర్గ కమిటీ 9 మందితో పట్టణ కమిటీ ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులుగా దాసర్ల దుర్గమ్మ, కార్యదర్శిగా ఎర్ర బోతు పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి. శాంతి ఉపాధ్యక్షులుగా ఎర్ర ప్రమీల, సహాయ కార్యదర్శులుగా కోటమ్మ, కోశాధికారిగా పోలేపల్లి మమత మరో ముగ్గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. మిర్యాలగూడ పట్టణ భారత జాతీయ మహిళా సమాఖ్య కమిటీ అధ్యక్షురాలుగా మామిడి ...మిగతా 2లో



## ఆది ఆంజనేయ స్వామి ఆలయంలో మహా యజ్ఞం

వార్త 8లో

# నాణ్యమైన విత్తనాలు అందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాల విషయంలో డీలర్ల పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవా లన్నా రు. డీలర్లు రైతులకు ఇచ్చే విత్తనాలను అవసరమైతే కంప సాగర్ లాంటి వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో తనిఖీ చేయించుకోవాలని, వాటి నాణ్యతను పరీక్షలు చేయించుకోవాలన్నారు రైతులు కూడా వారు పొందిన విత్తనాలను పరీక్షించుకోవాలన్నారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా షాపు ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకు విత్తనాలను అమ్మే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ఖచ్చితంగా ఎంఆర్పి ధరకే విత్తనాలను ఆమ్మాలని చెప్పారు. అలాగే నకిలీ విత్తనాలను, ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని, రైతులకు విత్తనాలను అందించడంలో ఒక డీలర్ గా కాకుండా, సాటి మనిషిగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సహకారంతో ఈ- పాస్ యంత్రాలు అందజేస్తున్నందున కోర మండల్ కంపెనీ టెక్నికల్ స్టాఫ్ ను పెంచాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే సమస్యను అధిగమించే విధంగా కృషి చేయాలని తెలిపారు. విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. విత్తనాలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆమె వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ రబీ సీజన్లో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండవ జిల్లాగా నల్గొండ నిలిచిందని , వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతోనే ఇది సాధ్యమైందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఈ రబి సీజన్లో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 5 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ వచ్చే వానకాలం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయడం జరిగిందని, 5 లక్షల ఎకరాలలో వరి ,5 లక్షల 40 వేల ఎకరాలలో పత్తి, పండించే అవకాశాలు ఉన్నాయని, అయితే వరితోపాటు, ఇతర పంటలను సాగు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ప్రత్యేకించి 20 వేల ఎకరాలలో కంది సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని డీలర్లు సరైన విత్తనాలను, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. ఈ సీజన్ నుండి ఎరువులన్నింటిని ఈ పాస్ యంత్రం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, కోరమండల్ ఫర్టిలైజర్ సహకారంతో జిల్లాలోని 973 మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేయనున్నామని తెలిపారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సిజిఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, రామ్మూర్తి, రవి, రాజేందర్,హర్ష, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంద మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు.

# 25 నుంచి పాలేరులో మేరీ మాత పుణ్యక్షేత్ర వేడుకలు

**కూసుమంచి, అక్షిత ప్రతినిధి :**

ఈనెల 25 నుంచి పాలేరులో అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రం వేడుకలు జరుగుతాయని ఆర్‌సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలిపారు. భిషప్ హౌస్ లో శనివారం పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రం వేడుకల పోస్టర్ ను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పాలేరు విచారణ గురువు కొమ్ము ఆంటోని తో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడారు యేసుప్రభు బోధనలు లోకానికి రక్షణ కవచంగా నిలుస్తున్నాయని తెలిపారు. మేరీ మాత గర్భ ఫలం యేసుక్రీస్తు ద్వార లోకంలో వెలుగులు నిండాయని అని బిషప్ తెలిపారు. పాలేరు విచారణ గురువు కొమ్ము ఆంటోనీ మాట్లాడుతు ఈ నేల 25 నుంచి పాలేరులో అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో వేడుకలు నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు ప్రతిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమలు ఉంటాయి అని తెలిపారు . పతాక ఆవిష్కరణ తొలిరోజు 25వ తేదిన ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30 తేదిన డాక్టర్ సగిలి ప్రకాష్ దివ్య బలి పూజ జరుగుతుందని తెలిపారు. పాలేరు డివిజన్ వ్యాప్తంగా , ఉమ్మడి జిల్లాలోని విశ్వాసులు అందరు ఈ వేడుకలకు తరలి రావాలని కొరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మేత్రాసనం ప్రోక్రిటర్ ఫాదర్ సురపల్లి హైజాక్,ఫాదర్ విజయకుమార్, ఆధ్యాత్మిక గీతాల ఇంచార్జి కొమ్ము ప్రసాద్, విశ్వాసులు పాల్గొన్నారు.



# గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి మధు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ (పూర్వం నంది) ఫిలిం అవార్డ్స్- 2025 కమిటీలో జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి సీనియర్ జర్నలిస్టు వాకిటి మధును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా పని చేసి రిటైర్డు అయిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా కూడ ఉన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో 1979వరకు ఈనాడు దినపత్రిక విలేకరిగా పని చేసి హైదరాబాద్ ఎడిషన్ లో రిపోర్టర్, సబ్ ఎడిటర్ గా పని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా చేరారు. ఉద్యోగ విరమణ అనంతరం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు. అవార్డు జ్యూరీ సభ్యులుగా మధు ఎంపిక పట్ల సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దిన్, రంగా శ్రీనివాస్ పలువురు హర్షం ప్రకటించారు.

# జాతీయ మహిళా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మార్తమ్మ కార్యదర్శిగా ఎస్కే షమీం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుమ్మకొండ అంజమ్మ, ఉపాధ్యక్షులుగా లీల, సహాయ కార్యదర్శిగా ఎర్రమాద సులోచన, కోశాధికారి సయ్యద్ నూర్మి మరో ముగ్గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ పట్టణ భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో మహిళల మీద జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు కృషి చేస్తామని వారన్నారు. అర్ధరాత్రి ఒంటరిగా మహిళ ఎప్పుడైతే ప్రయాణం చేస్తుందో అప్పుడే మహిళలకు స్వతంత్రం వచ్చే విధంగా ఉన్నదని ఆనాడే గాంధీ మహాత్ముడు చెప్పినారన్నారు. దానికోసం సమాజంలో ఉన్న పురుషులందరూ మహిళలను గౌరవించుకుంటూ మహిళా ఒక శక్తిగాను చూడాలి వేరే విధంగా చూడవద్దన్నారు. సమాజంలో రోజురోజు పేపర్ తిరుగేసిన ఏదో ఒకచోట మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని వారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ సుందరాంగులు రావడం చాలా మంచిదని సుందరాంగులు వారి దేశాలకు వెళ్లేంతవరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవచంగా ఉండి వారిని పంపించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. నియోజకవర్గ పట్టణ కార్యవర్గ సభ్యులు సూర్యపెల్లి పద్మ, సలికంటి సైదమ్మ, మచ్చ శైలజ, రాత్రతుల్లి, అసరాబేగం పాల్గొన్నారు.

# 19.16 లక్షల విలువైన 73 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో 19.16 లక్షల విలువైన 73 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్రంగా నిరాశకు గురవుతున్నారు ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని ఆరోపించారు.సీఎంఆర్ఎఫ్ పై అనేక పరిమితులు విధించి సహాయాన్ని ప్రజలకు అందకుండా చేసిన కాంగ్రెస్ పాలన ఇప్పుడు బహిరంగంగా తెలుస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేసింది మరియు రానున్న రోజుల్లో కూడా పనిచేస్తుంది అని ఎమ్మెల్సీ వివరించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో వైద్య సేవలు ఖరీదైనవిగా మారడంతో సామాన్య ప్రజలు చికిత్స పొందలేక తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించి ప్రజలను తీవ్ర సమస్యలకు గురిచేయడం తప్ప అభివృద్ధికి దారి తీసే చర్యలు ఏవీ చేపట్టలేదని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు.ప్రభుత్వ సహాయం ప్రజలకు చేరాలంటే, సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ఇది కాంగ్రెస్ పార్టీ లో కనిపించలేదని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ప్రజల అవసరాలను గుర్తించి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా వారికి అండగా నిలిచింది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం మైనార్టీ నాయకులు షేక్ తాజుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు వాచేపల్లి లక్ష్మారెడ్డి భాషబోయిన వీరన్న కారుమూరి వెంకటేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్ కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు ధనాల శ్రీకాంత్ పోట్ల ప్రసాద్ ప్రదీప్ మహమ్మద్ రఫీ ధర్మ ఇటికల శ్రీను తాతా ప్రసాద్ అశోక్ లింగనబోయిన సతీష్ పేరం వెంకటేశ్వర్లు చామకూరి రాజు ఇతర ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# వేములపల్లి తహసిల్దార్ గా హేమలత




**అక్షిత న్యూస్,వేములపల్లి**

వేములపల్లి మండల నూతన తహసీల్దార్, జాయింట్ సబ్ రిజిస్టర్ గా బహునుతల హేమలత శనివారం బాధ్యతలు స్వీకరించారు.నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హేమలత బదిలీ పై వేములపల్లి తహసీల్దార్ గా వచ్చారు. ప్రస్తుతం తహసీల్దార్ గా విధులు నిర్వహించిన పుష్పలత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ వెళ్లారు. ఈ సందర్భంగానూతన తహసీల్దార్ బహునుతల హేమలత మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసి రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# డాక్టర్ పల్లెకిషోర్ కుమార్ కు నాని చిన్నారావ్ సోషల్ వెల్ఫేర్ న్యూ ఢిల్లీ పురస్కారం

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన నాని చిన్నారావ్ వెల్ఫేర్ సొసైటీ వారు నిర్వహించిన అవార్డు ప్రధాన%శీ% సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ కు, తబలా వాయిద్య ము మరియు పాటలు, సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ యొక్క అవార్డు ఇవ్వనైనది ఈ సందర్భంగా డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ మాట్లాడుతూ అవార్డు తీసుకోవడం వల్ల బాధ్యతలు పెరుగుతాయని ఆయన అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా నేను అవార్డు తీసుకోవడం జరిగింది ఒక కార్యక్రమంలో జిఎస్టి చీఫ్ కమిషనర్ ఎస్ కే రెహమాన్, సూపర్డెంట్ నాగేశ్వరరావు, నవీన్,సాగర్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు




# మల్లన్నస్వామిని దర్శించుకున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శనివారం కొమురవెల్లి మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ దంపతులు వివేక్ చంద్ర జైస్వాల్ జనరల్ మేనేజర్ ఎస్ బి ఐ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి దేవాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని తెలిపారు. అలాగే దేవాలయానికి ఒక లాకర్ డొనేషన్ చేస్తానని వాగ్దానం చేశారు.దర్శనార్థం వచ్చే భక్తులకు మరియు మండల ప్రజలకు ఎస్బిఐ సేవలు చాలా ఉపయోగపడతాయని వారు తెలిపారు.స్వామివారి దర్శనం చేసుకోవడంచాలాసంతోషంగా ఉందని బ్రాంచ్ ఏర్పాట్లు భాగంగా ఈ దేవాలయాన్ని దర్శించుట మహాభాగ్యం అని తెలిపారు. దేవాలయ అర్చకులు జనరల్ మేనేజర్ కు స్వామివారి ప్రసాదం శేష వస్త్రములు ఆశీర్వచనం అందించారు. వారి వెంట ఏజీఎం అరుణ్ జ్యోతి,రీజినల్ బ్యాంక్ అధికారి సంతోష్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ క్రాంతి, ఉన్నారు.



# సమస్యలపై సీపీఐ (ఎం) సమరం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా

**-భారీగా హాజరైన ప్రజలు**

**వేలాదిగా దరఖాస్తుల సమర్పణ**

**-మూడు గంటల పాటు ధర్నా**

**శిబిరం నుంచి కదలని బాధితులు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం సీపీఐ (ఎం) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థకార్యాలయం ఎదుట శనివారం చేపట్టిన ధర్నా వేలాదిగా జనం పోటెత్తారు. సమస్యలు పరిష్కరించాలని ఎర్ర జెండాలు ప్లకార్డులతో వివిధ పథకాల దరఖాస్తుదారులు సుమారు రెండువేల మందికి పైగా కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బైఠాయించారు.





మొత్తం 26 కు పైగా సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన ఈ ధర్నాలో ప్రధానంగా అర్హులకు ఇండ్ల స్థలాలు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం (రూ.5 లక్షల లబ్ది) వర్తింపు కొత్త రేషన్ కార్డులు రేషన్ కార్డుల్లో సవరింపు కొత్త పింఛన్లు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500, మున్నేరు ఆర్సీసీ వాల్ నిర్మాణం వేగవంతం చేయటంతో పాటు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లింపు పలు కాలనీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణం రోడ్ల వెడల్పు డ్రెయినేజీల నిర్మాణం పారిశుద్ధ్య చర్యల్లో మెరుగుదల డంపింగ్ యార్డ్ తరలింపు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనే పలు డిమాండ్లను అధికారుల ముందు ఉంచారు. దాదాపు మూడు గంటల పాటు ఈ ధర్నా కొనసాగినా కార్పొరేషన్ అధికారులకు వినతి పత్రం ఇచ్చేంత వరకూ ఏ ఒక్కరూ కదలకపోవడం గమనార్హం. చివరకు నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లాఖాన్ వచ్చి దరఖాస్తులు తీసుకోవటంతో పాటు సీపీఐ (ఎం) చేసిన సర్వేలో వెలుగు చూసిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడక్కడా పోలీసులు జనానికి ఆటంకాలు కలిగించినా వేలాదిగా తరలిరావడం చర్చనీయాంశంగా మారింది. సమస్యల తీవ్రతకు భారీగా తరలివచ్చిన జనమే నిదర్శనం అని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం వ్యాఖ్యానించింది.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం : పోతినేని సుదర్శన్

ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు వివిధ పథకాల కోసం దరఖాస్తులు పెట్టడంతోనే ప్రభుత్వం కదలదని పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో 10 ఏళ్లు సాగదీసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాల కోసం అదే ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. యర్రా శ్రీకాంత్, యర్రా శ్రీను, తదితరుల నాయకత్వంలో సీపీఐ (ఎం) చేసిన పోరాట ఫలితంగానే అనేక కాలనీలు ఆవిర్భవించాయన్నారు. అగ్రహారం కాలనీ మొదలు దానవాయిగూడెం కాలనీ వరకు.. శివాయిగూడెం దాకా సీపీఐ (ఎం) పోరాట ఫలితంగా ఏర్పాటు అయినవేనని గుర్తు చేశారు. పోరాడందే ప్రభుత్వాలు స్థలాలు ఇవ్వవు, పథకాలు అమలు చేయవని అన్నారు. పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:**

అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త తోట కృష్ణయ్య కుటుంబాన్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి శనివారం పరామర్శించి 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి, నాయకులు తోట భాస్కర్ రెడ్డి, మందుల కిరణ్, తోట నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ఈనెల 25 లోపు ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి**

**యాదాద్రి భువనగిరి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి**

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :-**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ల రామారం, కొటమర్తి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తేమ శాతం రాగానే ధాన్యం తూకం వేయాలన్నారు. ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. రైస్ మిల్లర్స్ మిల్లులకు వచ్చిన



ధాన్యాన్ని వేగవంతంగా దిగుమతి చేసుకోవాలని అన్నారు. ఈనెల 25 లోపు ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో టార్పాలిన్ లను ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణ రెడ్డి, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి రోజా రాణి, తహసీల్దార్ శేషగిరిరావు, ఏపీ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి పాండురంగ చారి, ఏఈఓ అక్షర తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

**వరంగల్, అక్షిత బ్యూరో:**



క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని సిపిఎం పార్టీ కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ సుందరయ్య నగర్ గ్రామంలోని క్రీడా మైదానంలో ఈనెల 19న కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సుందరయ్య నగర్ గ్రామ పార్టీ శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడల పోటీలను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బషీర్ మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. అనంతరం ఆయన క్రీడా పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు కోమండ్ల రాజు, సాంబమూర్తి, వంగర రవి,చిలువేరు రవీందర్,పార్టీ కమిటీ సభ్యులు,సుల్తాన్, సిలువేరు ప్రశాంత్,అస్లాం, ఉస్మాన్,రాకేష్, ఎండి. ఇబ్రహం ఉస్మాన్,హరీష్,శ్రీకాంత్,సర్దార్,అదిల్,అజ్జు,ీడాకారులు పాల్గొన్నారు.

# వరంగల్ క్రైమ్ నూతన ఏసీపి గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ క్రైమ్ విభాగం నూతంగా ఏసీపీగా నియమించబడిన వి కిరణ్ కుమార్ శనివారం క్రైమ్స్ ఏసిపి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీబీ కిరణ్ కుమార్ ను అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.

# ఉపాధి హామీ పనుల్లో బయల్పడిన బుద్ధ విగ్రహం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ రామసముద్రం చెరువు లో ఉపాధి హామీ పనుల్లో ఇక్ష్వాకుల కాలపు బుద్ధ విగ్రహం బయటపడింది క్రీ.శ. 3 వ శతాబ్దం కు చెందినదిగా గుర్తించారు. ఇదిపల్నాటి సున్నపు రాతి విగ్రహా%శీ% పురావస్తు పరిశోదకుడు ప్లీచ్ ఇండియా సీఈఓ డాక్టర్ ఈమని శివానాగిరెడ్డి ఈ విగ్రహం ను క్షుణ్ణం గా పరిశీలించిన పిమ్మట ఆయన మాట్లాడుతూ పర్వత విజయపురి గా పేరు గాంచిన నాగార్జున కొండ లోని బుద్ధుని తల పై మహా పురుష లక్షణాల్లో ఒకటైన ఉసనీసం పొడవాటి చెవులు కనుబొమ్మల మధ్య ఊర్ణ అని గుర్తు ఉన్నాయి అని ఇవి మహాయాన బౌద్ధం రూపురేఖలు చూపిస్తున్నాయని తెలిపారు. నేలకొండపల్లిలో బయల్పడిన 9 బుద్ధ విగ్రహాలు ను పోలిన చారిత్ర క ప్రాధాన్యత కల్గిన ఈ బుద్ధ విగ్రహం బయల్పడిన చోట తవ్వకాలు జరిపితే మరిన్ని చారిత్ర క బౌద్ధ ఆనవాళ్ళ వెలువడే అవకాశాలు ఉన్నయి అని అన్నారు. పురావస్తు ప్రాధన్యత కల్గిన ఈ విగ్రహా%శీ% ను ప్రభుత్వ ప్రదర్శనశాల కు తరలించి భద్ర పరచాలి అని ఈమని శివ నాగిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు.



# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని తనిఖీలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బృందం డాక్టర్ రాథోడ్ పర్సనల్ డైరెక్టర్ ,డాక్టర్ సుమిత్రా రాణి



డిప్యూటీ సిఎస్ పిసిపి ఎన్డిటి, శ్రీమతి శ్వేతా మోహన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్,హైదరాబాద్, కార్యాలయం వారు ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు. గతవారంరోజులుగాసూర్యాపేటలోపలుఆసుపత్రులపైవస్తున్నఆరోపణను పరిశీలనకై వచ్చి ఆసుపత్రుల పర్మిషన్ కు సంబంధించిన అర్హత పత్రులను వైద్యాధికారుల పర్మిషన్ సర్టిఫికెట్స్ పరిశీలించి అట్టి ప్రతులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పరిశీలనమితమై నాలుగు ఆసుపత్రులకు సంబంధించినఅన్నివివరాలను సర్టిఫికెట్స్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ బృందం తీసుకొని వెళ్లడం జరుగుతుందని ఈ రిపోర్ట్స్ రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవిచంద్రనాయక్ సమర్పించడం జరుగుతుందని అక్కడ పరిశీలన అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ తదుపరి చర్యల నిమిత్తమై పంపడం జరుగుతుందని రాష్ట్ర బృందం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సభ వేదిక నిర్మాణానికి భూమిపూజ...!

## పాఠశాల పూర్వ విద్యార్థి సీఎం హరిచరణ్ రాజు...!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని... జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, పూర్వ విద్యార్థి... ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కీర్తిశేషులు సీ.ఎం రాఘవ రాజు... వారి కుమారుడైన సీఎం హరిచరణ్ రాజు... విద్యార్థుల సౌకర్యార్థం తానే స్వయంగా వ్యయం చేసి సభవేధిక నిర్మించేందుకు ముందుకు రావడం అభినందనీయమని...పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అన్నారు. శనివారం భూమిపూజ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంక రెడ్డి. ఏ ఏ పి సి చైర్‌పర్సన్ శ్రీమతి లత. హరిచరణ్ రాజు గారి ప్రతినిధి పి. యాదగిరి, స్టాఫ్ సెక్రటరీ లక్ష్మీనరసమ్మ, ఉపాధ్యాయులు కృష్ణమోహన్, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, రజిత, రిటైర్డ్ ఉపాధ్యాయులు గట్టు రామచంద్రం, గ్రామస్థుల సమక్షంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. హరిచరణ్ రాజు గతంలో పాఠశాలకు చేసిన సేవలను వారు కొనియాడారు.



# హాస్పటల్ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి :**

నేరేడుచర్ల మండల పరిధిలోని పత్తేపురం గ్రామ పంచాయతీ నందు 15 ఫైనాన్స్ నిధుల నుంచి,గవర్నమెంట్ హాస్పటల్ సబ్ సెంటర్ కి 20 లక్షల రూపాయలు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చే, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నిధులు మంజూరు చేయించారు. అట్టి హాస్పటల్ నిర్మాణ ప్రారంభోత్సవాన్ని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పత్తేపురం గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధ పంగ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పారుపల్లి సత్యనారాయణ,పత్తేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రాంరెడ్డి, మేకల వెంకటరెడ్డి, మల్లారెడ్డి,మచ్చ గోపాల్, పిల్లుట్ల వెంకటయ్య,మచ్చ మహేష్,మచ్చ వెంకన్న,పీహెచ్ఎల్ ప్రమీల, అరవింద్ ,శ్రీలత,కావేరి పాల్గొన్నారు.



# లైసెన్స్డ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ నిర్వహణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

లైసెన్స్డ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ప్రకారం 5 వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, జిల్లా హెడ్ క్వార్టర్ లలో 50 రోజుల పాటు శిక్షణ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎంపికైన ప్రైవేట్ లైసెన్స్డ్ సర్వేయర్లకు మే 26 నుంచి జూలై 26 వరకు 50 రోజుల పాటు ఇల్లందు క్రాస్ రోడ్డు నందు గల ట్రైనింగ్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ నందు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈ నెల 25న ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 11,17 బాల బాలికల చెస్ సెలక్షన్స్

## జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

చదరంగంలో ప్రతిభ గల గ్రామీణ పట్టణ క్రీడాకారులను ప్రోత్సహించాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 11, 17 బాల బాలికల చెస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చదరంగంలో పట్టున్న చిన్నారులు ఎంతో మంది ఉన్నప్పటికీ వారికి సరైన వేదిక లభించడం లేదన్నారు. అలాంటి క్రీడాకారులనుప్రోత్సహించేందుకు మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిభ కలిగిన చదరంగం క్రీడాకారులు ఈ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడంతో పాటు షీల్డులు, మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. వివరాలకు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్ సెల్ 9394753343 కిసంప్రదించాల్సిందిగా తెలిపారు.

# 38 ఓట్ల మెజార్టీతో గెలిచిన నంగునూరు మండల డైరెక్టర్ పరశురాములు...


**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**



శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ హాల్ సిద్దిపేట లో జరిగిన ఎన్నికల్లో నంగునూరు మండలం డైరెక్టర్ గా నర్మెట్ట గ్రామానికి చెందిన ముడికే పర్శ రాములు యాదవ్ కు 38 ఓట్లు రాగా నంగునూరు మండలం కేంద్రానికి చెందిన ఉల్లి మల్లయ్య యాదవ్ కు 33 ఓట్లు రాగా 5 ఓట్ల మెజార్టీతో ముడికే పర్శరాములు గెలుపొందారని ఎన్నికల అధికారి ధ్రువీకరించారు. ఈ సందర్భంగా పరుశరాములు మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ ఫంక్షన్ నంగునూరు మండల డైరెక్టర్ 38 ఓట్ల మెజార్టీతో గెలవడం సంతోషం వ్యక్తం చేస్తూ నామీద ఎంతో నమ్మకంతో నాకు ఓటు వేసిన యాదవ కుల సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నంగునూరు మండల డైరెక్టర్ గా నా బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని యాదవ సంఘం సభ్యులకొరకు పాటుపడతానని తెలిపారు.

# హనుమాన్ స్వాములకు రోడ్డు భద్రతల పట్ల అవగాహన

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



కొమురవెల్లి మండలంలో గల అయినా పూర్ గ్రామ శివారులోని హనుమాన్ టెంపుల్ దగ్గర హనుమాన్ భక్తులను ఉద్దేశించి ఎస్ ఐ రాజు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష ఎంత నిష్టంగా భక్తితో వ్యవహరిస్తున్నారో ఆ విధంగానే రోడ్డు భద్రతల పట్ల బాధ్యతగా భక్తితో వ్యవహరించాలని చెప్పడం జరిగింది. అలాగే సైబర్ క్రైమ్ నేరాల,1930 గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు స్వాములు సామాజిక బాధ్యతతో గంజాయి తాగే వారి సమాచారం పోలీసులకు చేరవేయాలని అసాంఘిక కార్యకలాపాలను నివారించడానికి బాధ్యతగా వ్యవహరించాలని హనుమాన్ స్వాములను ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో కొమరవెల్లి ఎస్ఐ ఎల్ రాజు గౌడ్,సిబ్బంది, ప్యాక్స్ చైర్మన్ కృష్ణ గౌడ్, 100కు పైగా హనుమాన్ దీక్షా స్వాములు పాల్గొన్నారు.

# భూ తగాదా లో గొడ్డలితో దాడి చేశానన్నది అవాస్తవం...!

**ఇటికాల పల్లి కురుమ సంఘ సభ్యుల (రైతుల) ఆరోపణ ...**

**జనగామ/ బచ్చన్నపేట/ ఇటుకలపల్లి, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇటికాల పల్లి గ్రామంలో భూతగాద విషయంలోనూ కాస ఐలయ్య పై దాడి చేశామని సోషల్ మీడియాలో ప్రచారం చేసినది అవాస్తవమని, బియ లింగయ్య గ్రామ కురుమ సంఘ సభ్యులు... రైతులు స్పష్టం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ... గత నాలుగు రోజుల క్రితం తన పట్టా భూమి 14 ఎకరాలలో చెట్లను తొలగిస్తున్న క్రమంలో పక్క రైతు కాసా ఐలయ్య అడ్డుపడగా నెట్టి వేసుకోవడం జరిగింది. ఇట్టి విషయంపై గోడ్డలితో దాడి చేశారని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వాస్తవాన్ని గమనించి నిజా నిజాలు తెలుసుకోవాలని... అనవసరపు అభియోగాలు మోపకూడదని బియ లింగయ్య వెల్లడించారు. వీరి వెంట గ్రామ కురుమ సంఘ మల్లికార్జున సంఘ సభ్యులు (రైతులు) మాద సత్తయ్య , ఆలేరు ఓజాలు, చక్కిళ్ల సిద్దయ్య , కామల్ల సిద్దయ్య , దయాలసిద్దులు, ఆలేరు వెంకటమ్మ, సత్తమ్మ , మేక ఐలవ్వ , కాస కొండవ్వ , పలువురు పాల్గొన్నారు.



# ఆపరేషన్ సింధూర్ విజయ యాత్ర

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శనివారం రోజు మాదాపూర్ డివిజన్ పరిధిలో కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారత సైన్యానికి మద్దతుగా తెలుగు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని వ్యక్త పరిచేలా,బీజేపీ మరియు ఇతర పార్టీ నేతలు కలిసి పాల్గొనే ఈ తిరంగ యాత్ర మాదాపూర్ న్యాక్ గ్రౌండ్ గేట్ వద్దనుంచి జాతీయ జెండాలు చేతపట్టి ఈ విజయోత్సవ యాత్ర దేశ భక్తి నినాదాల హోరుతో భారత సైనికులకు మద్దతుగా మెటల్ చార్మినార్ వరకు నిర్వహి%శీ%చారు.అనంతరం ర్యాలీ లో పాల్గొన్న వారందరు ట్యాంక్ బండ్ చేరుకొని ఈ యాత్ర ని ముగించినట్లు బీజేపీ నేతలు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ఈ ర్యాలీ, జాతీయతా స్ఫూర్తిని బలపరిచే కార్యక్రమంగా నిలవనుందని రాధాకృష్ణ యాదవ్ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ దేశ స్ఫూర్తిని మనలో కలిగించే ఈ తిరంగ యాత్ర తన అధ్యక్షతన నిర్వహించి దేశం పట్ల తనకున్న ప్రేమ ను భక్తి ని చాటుకునే అవకాశం దొరకడం అదృష్టం గా భావిస్తునని తెలిపాడు. ఈ కార్యక్రమం లో వేణుగోపాల్ రెడ్డి ,శివ యాదవ్ ,ఆనంద్ ,సుమన్ నాయక్ ,శీను నాయక్ ,కృష్ణ గౌడ్ ,వి నరసింహా యాదవ్, కురుమయ్య ,పవన్, బాలు నాయక్ ,జయదేవ్ తివారి, నరేష్ రెడ్డి, జగన్ యాదవ్, సూర్యవంశం ,లింగస్వామి ,మల్లీ యాదవ్, మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు ఏర్పాటు

-నిర్ణీత గడువులోగా వీధి వ్యాపారుల ప్రాంగణం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు ఆసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్ లు స్టాల్స్ చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు. మార్చి 12న కలెక్టర్ వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతిపాదన పనులు మొదలు పెట్టారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు వర్షం నీరు పోయే విధానం టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త కూరగాయల వ్యర్థాలు ఉండకుండా జాగ్రత్తలు నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణలాల్ సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

# బానోత్ రంజిత్ నాయక్ ను పరామర్శించిన



# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని సత్యనారాయణపురం నందు ఇటీవల రోడ్ ప్రమాదం లో కాలు ఫ్రాక్చర్ అయిన టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు బానోత్ రంజిత్ నాయక్ ను తన స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జున పుప్రద్యుమ్న చారి మారెమ్మ తల్లి దేవాలయ కమిటీ డైరెక్టర్ బానోత్ భాస్కర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కవి రచయిత బుక్కా సత్యనారాయణకు న్యూఢిల్లీలో డాక్టరేట్ ప్రధానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రముఖ న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ సంస్థ డాక్టర్ దోమల చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ నేషనల్ ప్రెసిడెంట్ చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ న్యూఢిల్లీకి చెందిన వారి ఆధ్వర్యంలో నిన్న న్యూఢిల్లీలో కళామంచి ఏసీ ఆడిటోరియం రోడ్ నెంబర్ 41 లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ కవి రచయిత సామాజిక సేవకులు నంది పురస్కార గ్రహీత బుక్కా సత్యనారాయణ ఆ వేదికపై గౌరవ డాక్టరేట్ ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు ఈ డాక్టరేట్ పురస్కారం తెలంగాణ రాష్ట్రంలో వీరి ఒక్కరికే ఈ దక్కటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం. ఈ డాక్టరేట్ పురస్కారం అందుకున్న తొలి వ్యక్తిగా అరుదైన గుర్తింపును పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి అడిషనల్ స్పీకర్ డాక్టర్ పైడి నవనీత రవీందర్ స్పీకర్ డాక్టర్ దోమల చిన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ స్పెషల్ చీఫ్ గెస్ట్ రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ ముఖ్యఅతిథిగా విశాఖపట్నం మేయర్ మరియు కన్స్యూమర్ రైట్స్ కమిషన్ దాడి సత్యనారాయణ స్పెషల్ చీఫ్ గెస్ట్ డి నాగేశ్వరరావు ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ న్యూఢిల్లీ రహమాన్ స్పెషల్ ఇన్కమ్ టాక్స్ చీఫ్ కమిషనర్ న్యూఢిల్లీ చేతుల మీదుగా సత్యనారాయణ ఈ డాక్టరేట్ అందుకున్నారు. దోమల చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆయా రంగాల్లో సేవలు అందించిన వారికి డాక్టరేట్ ప్రధానం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం నుండి ఆయా రంగాల్లో సేవలు అందించిన కవి రచయిత సామాజిక సేవకులు నంది అవార్డు గ్రహీత సత్యనారాయణ సేవలను గుర్తించి న్యూఢిల్లీకి ఆహ్వానం పంపించి పురస్కారం అందించడం జరిగిందని చైర్మన్ శ్రీ చెన్నారావు పేర్కొన్నారు. ఇలా సేవా దృక్పథం కలవారిని గౌరవించుకోవడం గొప్ప సాంప్రదాయమని పేర్కొన్నారు. బుక్క సత్యనారాయణ మట్టి మనుషుల మౌనం నివురుగప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం వంటి పుస్తకాలు వెలువరించి తన రచనలతో సామాజిక చైతన్యం కలిగించారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రి సాహితీ పురస్కారం నగర్ పురస్కారం అందుకున్నారని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో నిర్వహించిన 6 ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో అన్నిటిలో పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగారు. డాక్టర్ సి నారాయణ రెడ్డి గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ గుత్తికొండ సుబ్బారావు వంటి దేశపతి శ్రీనివాస్ సుద్దాల అశోక్ తేజ జయరాజు వంటి ప్రముఖుల సాహితీ వారసత్వంతో ఒంగోలు రాజమండ్రి విశాఖపట్నం వరంగల్ కరీంనగర్ నిజాంబాద్ సాహితీ సభల్లో కీర్తి పురస్కారాన్ని అందుకున్నారని గుర్తు చేశారు. వీరు కవిగా రచయితగా సమాజ సేవకులుగానే కాక వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మున్సిపల్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బహుముఖ సేవలు అందిస్తున్నారని ముఖ్యులు అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో చనిపోయిన వారిని కరణం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సహాయం ఇప్పించడం కరోనా పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని మరియు అనాథలకు అన్నదానం వివిధ సేవా రంగాలలో సేవలు అందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు డాక్టరేట్ అందుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. ఇంకా నిరుపేద అనాథలకు 65 మందికి ఎంతో ప్రయాసలతో వారికి వృద్ధాప్య వితంతు పెన్షన్లు మంజూరు చేయించారు. సత్యనారాయణ మునుముందు ఇంకా ఎన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని అన్నారు. వికాస వేదిక అధ్యక్షులు సాధనాల వెంకట స్వామి నాయుడు ప్రధాన కార్యదర్శి ఏజెంట్ శ్రీనివాస్ వికాస వేదిక జిల్లా కార్యవర్గం మరియు మహబూబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి శ్రీనివాసరావు అక్షరాలతోబ నిర్వాహకులు నామా పురుషోత్తం రాసమల్ల ఉపేందర్ దాసరోజు శ్రీనివాస్ కన్నెకంటి వెంకటయ్య రౌతు రవి పలువురు కవులు రచయితలు సామాజికవేత్తలు సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో ఆనంద దాయకమని వారు ఇంకెన్నో పురస్కారాలు అందుకోవాలని అన్నారు.



# మల్లీశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలి

## దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నిడమానూరు మండలం బొకమంతలపాడు గ్రామానికి చెందిన ధర్మవరపు మల్లేశ్వరీ కుటుంబానికి న్యాయం చేయాలని దళిగ్తసంఘాల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక జ్యోతిరావు పూలే బిసి భవన్ లో జరిగిన దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు మాట్లాడుతూ తక్షణమే మల్లేశ్వరి కేసులో నలుగురు నారెడ్డి ధనపాల్రెడ్డి, ఎడవెల్లి నరేందర్రెడ్డి, కుక్కల మనిష, పొనసాని కావ్యలను తక్షణమే అరెస్టు చేయాలి, మల్లేశ్వరి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం అందించాలి, మల్లిశ్వరి కుటుంబానికి మూడెకరాల భూమి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఒక ఇల్లు ప్రభుత్వం ఇవ్వాలి, నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కు జైవీర్ రెడ్డి, బాధితులను పరామర్శించాలి కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చేసిన తీర్మానాలను ఆమోదించారు. వెంటనే పరిష్కరించని యెడల దళిత సంఘాల అఖిలపక్షం ఆధ్వర్యంలో మల్లేశ్వర కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు భారీ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని తీర్మానం చేశారు. రౌండ్ సమావేశంలో బిఎల్ఎఫ్ నాయకులు వస్కుల మట్టయ్య, మాల మహానాడు నాయకులు తాళ్లపల్లి రవి, డిఎస్పి నాయకులు తలారి రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ కొండల్, కెవిపిఎస్ నాయకులు ఆర్.పరశురాములు బిఎస్పీ నాయకులు పుట్టల దినేష్, తరి ఎల్లయ్య, కోడిరెక్క మల్లయ్య, పోతుగంటి కాశి, ఎస్కె.గాలీబ్, బొప్పని నాగేష్, జిల్లా రమేష్, మల్లేశ్వరి, తమ్ముడు ధర్మారపు శివకుమార్, పుట్టల నరేష్, కూరపాటి కోటేష్, దుబాస్ కొండల్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్, ఎమ్మెల్యే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా పరిధి 62 వడివిజన్ సోమిడి ప్రాంతంలో కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయంతో హనుమాన్ గుడి వద్ద నిర్మించతలపెట్టిన సి సి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శనివారం స్థానిక వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి శంఖుస్థాపన చేసిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్,గుండు సుధారాణి . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలీ, ఈ ఈ రవికుమార్, డి ఈ సారంగం, ఏ ఈ మేనక, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆది ఆంజనేయ స్వామి ఆలయంలో మహా యజ్ఞం

చేర్యాల, అక్షిత ప్రతినిధి: సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని శ్రీ ఆది అజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా యజ్ఞం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహా యజ్ఞం సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ, స్వామివారికి పంచామృత అభిషేకం తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, లోకకళ్యాణం కోసం మహా యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారని, యజ్ఞం అనంతరం ఆలయంలో భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుచైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం, పథకం ప్రజలకు చేరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం ప్రతిఒక్కరి బాధ్యతగా ముందుకు సాగాలని అన్నారు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తామని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శనివారం సాయంత్రం మదీనాగూడ కిన్నెర గ్రాండ్ హోటల్ నందు టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి ,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఏర్పాటు చేశారు. కార్యకర్తలు పార్టీ బలోపేతం కు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ , దొడ్ల వెంకటేష్ గౌడ్, మిరియాల రాఘవరావు, మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని బీహార్ పోలీసులు అడ్డుకుని అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా ఎలా ఆపారో మనమందరం చూశాము.మోడీ మరియు నితీష్ కుమార్ లు రాహుల్ గాంధీ కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశంలో లేకుండా చేయాలనే దురుద్దేశంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఒక మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని దానికి ఈ కేసులు ఎఫ్ఎఆర్ లు స్పష్టమైన సంకేతం అని ఇప్పుడు సందర్భంగా పోలీసులు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు వారి పాలిత రాష్ట్రాలలో బిజెపి-ఎన్డీఏ రాజకీయ ప్రతీకారం కొనసాగుతోందని రుజువు చేస్తున్నాయని అన్నారు.రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ సెంటర్ లో ఎన్ డి ఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినటువంటి జె డి యు బీహార్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దిష్టి బొమ్మ దహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బాల గంగాధర్ ఆదర్శ నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్ క్రాంతి కుమార్ పాలేరు నియోజకవర్గ అద్యక్షులు కిరణ్ వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సత్యం ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖైజర్ ముదిగొండ మండల అద్యక్షులు నాగరాజు ఖమ్మం పట్టణ యువజన నాయకులు ఆర్ కె నాయుడు జితేందర్ నాయుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్లలో మందులు లేక పేద ప్రజల ఇబ్బందులు

**చేర్యాల (మద్దూరు) అక్షిత ప్రతినిధి:**

గ్రామాలలోని సబ్ సెంటర్లలో బిపి, షుగర్ తదితర మందులు లేక పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే మందులను సప్లై చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి జిల్లా వైద్య అధికారులను డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దూరు , లద్నూరు ఉప కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో టెల్మా , ఆమ్లా బీపీ మాత్రలు మరియు డి పి టి మరియు ఇతరత్రా మందులు గత కొన్ని నెలలుగా గ్రామాలలోని సబ్ సెంటర్లకు సప్లై చేయకపోవడంతో బీపీ మాత్రలు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతూ పక్షవాతానికి లోనవుతున్నారని, ప్రజల బాగోగులు పట్టించుకోకుండా వైద్యాధికారులు నిర్లక్ష్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి బీపీ మరియు షుగర్ ఇతర మందులను వెంటనే గ్రామాలలోని సబ్ సెంటర్లకు సప్లై చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిట్టల నరేష్, ఇట్టమైన పరమేష్, అల్ల కిష్టయ్య, ఆల్ల శివ శంకర్ , సురేష్ , బాబు , నర్సింలు , రాజు తదితరులు పాల్గొన్నారు.

